సాక్షి
నిర్మల్
గురువారం । 7 । డిసెంబర్ । 2023



జిల్లాతో రేవంత్ అనుబంధం
నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్‌రెడ్డికి జిల్లాతో అనుబంధం ఉంది. జిల్లాలో చేపట్టిన పలు ఆందోళనలు, ఉద్యమాలు, ఎన్నికల సభల్లో ఆయన పాల్గొన్నారు. 9లో▸



ఆర్థికాభివృద్ధిలో అతివలు
సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సభ్యులు బ్యాంక్ రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారు. స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు. 9లో▸

గరిష్టం/కనిష్టం
27.0 / 18.0

వాతావరణం
ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చలి తీవ్రత అధికమవుతుంది. ఈదురుగాలులు వీస్తాయి. పలుచోట్ల జల్లులు కురిసే అవకాశముంది.

న్యూస్‌రీల్

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత



మాల ధరించిన సాయి భక్తులు

నిర్మల్‌చైన్‌గేట్: ఆధ్యాత్మిక సాధనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ గండి రామన్న దత్తసాయి బాబా ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మన్, సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గండిరామన్న క్షేత్రంలో కొలువైన సాయిబాబా ఆలయంలో దత్త జయంతిని పురస్కరించుకుని బుధవారం పలువురు భక్తులు సాయి మాల ధరించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22న దత్త జయంతిని పురస్కరించుకుని అర్ధ మండలి దీక్ష చేపట్టినట్లు పేర్కొన్నారు.

బస్టాండ్‌లో వీల్‌చైర్లు



వీల్‌చైర్ వినియోగించుకుంటున్న దివ్యాంగుడు

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో వృద్ధులు, దివ్యాంగులు, పేషెంట్ల కోసం పద్మ చిల్డ్రన్స్ స్పెషల్ హాస్పిటల్ డాక్టర్ సాయికృష్ణ సహకారంతో బుధవారం వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, పేషెంట్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ పూదరి సాయికృష్ణ, స్టేషన్ మేనేజర్ జీఎస్ నారాయణ, ఎస్ఆర్ శేఖర్, కంట్రోలర్ భోజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

‘డయల్ యువర్ డీఎం’కు స్పందన

భైంసాటౌన్: భైంసా ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం నిర్వహించిన ‘డయల్‌యువర్ డీఎం’కు స్పందన లభించినట్లు డీఎం అమృత తెలిపారు. ఈ మేరకు ప్రయాణికులు చేసిన పలు సూచనలు, సలహాలకు సమాధానమిచ్చినట్లు పేర్కొన్నారు. భైంసా నుంచి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ సర్వీస్ నడపాలని కోరగా, పరిశీలిస్తామని చెప్పారు. అబ్దుల్లాపూర్ మీదుగా లోకేశ్వరానికి, భైంసా నుంచి నిర్మల్ మీదుగా హైదరాబాద్‌కు, సోనారి, కుబీర్ మీదుగా హిమాయత్‌నగర్ బస్సులు నడపాలని పలువురు కోరగా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న డీపీవో శ్రీలత

తానూరు: గ్రామాల శుభ్రతపై దృష్టి సారించాలని డీపీవో శ్రీలత సూచించారు. బుధవారం మండలంలోని మాహలింగి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లోని పరిసరాలు పరిశీలించి మాట్లాడారు. మురుగుకాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా సేకరించిన తడి, పొడి చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్డులో ఎరువులు తయారు చేయాలని తెలిపారు. గ్రామస్తులకు క్లోరినేషన్ చేసిన నీటిని అందించాలని, పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీల్లో పలురకాల పండ్లు, పూల మొక్కలు నాటించాలని తెలిపారు. నర్సరీ నర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఎంపీవో మోహన్‌సింగ్, ఉపాధిహామీ సిబ్బంది, నాయకుడు పోశెట్టి తదితరులున్నారు.

ట్రిపుల్‌ఐటీలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న డైరెక్టర్ సతీశ్

భైంసా: బాసర ట్రిపుల్‌ఐటీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. డైరెక్టర్ సతీశ్‌కుమార్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్ డాక్టర్ నాగసాయి, డాక్టర్ దత్తు, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ విఠల్, వసంత్‌బాబు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మనోళ్లకు ఛాన్స్..!



ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే, నిర్మల్
వెడ్మ బొజ్జుపటేల్, ఎమ్మెల్యే, ఖానాపూర్
కూచాడి శ్రీహరిరావు, డీసీసీ అధ్యక్షుడు

- ‘ఏలేటి’కి బీజేఎల్పీగా అవకాశం!
- వెడ్మ బొజ్జుకు ఉన్నత పదవి..!
- పార్టీ ప్రాధాన్యత శ్రీహరిరావుకేనా?
- జిల్లా అంతటా జోరుగా చర్చలు

నిర్మల్: జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ గెలిచి సంచలనం సృష్టిస్తే.. రాష్ట్రంలో కాంగ్రెస్ అనూహ్యంగా సర్కారు ఏర్పాటు చేస్తోంది. ఈక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు, నేతలకు రాష్ట్రస్థాయిలో పదవులు, జిల్లాలో ప్రాధాన్యతలపై జోరుగా చర్చసాగుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నాలుగు స్థానాల్లో బీజేపీ గెలుపొందింది. ఇందులో నిర్మల్‌లో రెండు స్థానాలూ కైవసం చేసుకుంది. ఈక్రమంలో పార్టీ జిల్లాకు సముచిత ప్రాధాన్యం ఇవ్వనుందని తెలుస్తోంది. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి అసెంబ్లీలో ప్రతిపక్ష (బీజేఎల్పీ) నేతగా ఛాన్స్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ నుంచి ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిచిన వెడ్మ బొజ్జుపటేల్ కాబోయే సీఎం రేవంత్‌రెడ్డికి దగ్గరి వాడు. ఈక్రమంలో కొత్త ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా నుంచి ఆయనకూ గుర్తింపు ఉండొచ్చన్న వాదన వినిపిస్తోంది. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ పశ్చిమప్రాంతంలో సీనియర్ నేత, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు తగిన ప్రాధాన్యం దక్కుతుందన్న చర్చ కూడా కొనసాగుతోంది.

బీజేఎల్పీ నేతగా..

శాసనసభలో బీజేపీ పక్షనేత ఎంపికలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆయనకు 2009లో ఎమ్మెల్యేగా చేసిన అనుభవం ఉంది. రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది స్థానాల్లో బీజేపీకి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిపెట్టింది నిర్మల్. అది కూడా రెండుసార్లు మంత్రిగా ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత ఇంద్రకరణ్‌రెడ్డిపై కావడం గమనార్హం. వీటితో పాటు బీజేపీ రాష్ట్ర, కేంద్ర పెద్దలతోనూ ఏలేటికి మంచి సంబంధాలున్నాయి. ఏఐసీసీ స్థాయి పదవిని వదులుకుని బీజేపీలో చేరడం, పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆయన బీజేపీ పెద్దల దృష్టిలో పడ్డారు. ఆయన బుధవారం పార్టీ పెద్దలు బీఎల్ సంతోష్, తరుణ్‌చుగ్ తదితరులను కలిశారు. ఈక్రమంలో బీజేఎల్పీ నేతగా మహేశ్వర్‌రెడ్డికి అవకాశం దక్కుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు మూడుసార్లు గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్, కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్‌ను ఓడించిన వెంకటరమణారెడ్డి నుంచి ‘ఏలేటి’కి కొంత పోటీ ఎదురవుతోంది.

శ్రీహరిరావుకూ ప్రాధాన్యత!

తెలంగాణ ఉద్యమకారుడిగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీనియర్‌నేత కూచాడి శ్రీహరిరావుకు పేరుంది. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న శ్రీహరిరావు ఇటీవల ఎన్నికల్లో ఓ టమి పాలయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా ఉన్నా.. స్థానికంగా ఆ ప్రభావం లేకపోవడం, బీజేపీ గాలి ఉండటంతోనే ఆయన ఓటమి పాలైనట్లు పార్టీ భావిస్తోంది. కాంగ్రెస్‌లో చేరిన నుంచి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి శ్రీహరిరావుకు ప్రాధాన్యతనిస్తూ వస్తున్నారు. మున్ముందు ఎంపీ, స్థానికసంస్థలు తదితర ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సీనియర్‌గా ఉన్న శ్రీహరిరావుకు రేవంత్‌రెడ్డి మరింత ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అలాగే నిర్మల్ ఎన్నికల సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సారంగపూర్ జెడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, యువనేత అర్జుమంద్‌అలీకి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈక్రమంలో కాబోయే సీఎం జిల్లా నాయకులకు మంచి అవకాశాలు ఇవ్వొచ్చన్న ఆశాభావాన్ని హస్తం శ్రేణులు వ్యక్తంచేస్తున్నాయి.

బొజ్జుకు పదవి!

ఆదివాసీ ఉద్యమనేతగా, సామాన్యుడిగా ప్రజల్లో గుర్తింపు పొందిన వెడ్మ బొజ్జుపటేల్ ఖానాపూర్ ఎమ్మెల్యే కావడం వెనుక ఉన్నది కాబోయే సీఎం రేవంత్‌రెడ్డే. తన ప్రోత్సాహంతోనే కాంగ్రెస్‌లో చేరి, ఎమ్మెల్యేగా బరిలో నిలిచి బొజ్జు సంచలన విజయం సాధించారు. ఇప్పుడు తన మంత్రివర్గంలో లేదా ప్రభుత్వానికి సంబంధించి కీలక పదవుల్లో వెడ్మ బొజ్జుకూ రేవంత్ అవకాశం కల్పిస్తారన్న ప్రచారం ఉంది. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఐదు అసెంబ్లీ స్థానాల్లో ఒక్క బొజ్జు మాత్రమే కాంగ్రెస్ నుంచి గెలువడమూ అతడికి కలిసి వస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

బీజేపీది నలభై ఏళ్ల పోరాటం

- మొదటిసారి గెలిపించిన ముధోల్ ప్రజలు



భైంసాటౌన్: కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ముధోల్ నియోజకవర్గంలో బీజేపీ పాగా వేసేందుకు దాదాపు 40ఏళ్లు పట్టింది. కాంగ్రెస్‌కు ఏడుసార్లు, టీడీపీకి మూడుసార్లు, స్వతంత్రులకు రెండుసార్లు, టీఆర్ఎస్‌కు రెండుసార్లు అవకాశమిచ్చిన ముధోల్ ఓటర్లు మొదటిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారు. ముధోల్‌కు ఇప్పటిదాకా 15సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరుగగా, 1983 నుంచి బీజేపీ బరిలో నిలుస్తూ వస్తోంది. నియోజకవర్గంలో ఒక్కశాతం ఓట్ బ్యాంక్ నుంచి క్రమంగా తన బలాన్ని పెంచుకుంటూ ఈసారి 49శాతం ఓట్లతో ఎట్టకేలకు విజేతగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018 ఎన్నికల్లో బీజేపీకి నియోజకవర్గంలో దాదాపు 30శాతం ఓటర్లు పెరిగారు. 2023లో బీజేపీ ఓటు బ్యాంక్ దాదాపు సగానికి చేరుకుంది. ఆ పార్టీ తరపున పోటీచేసిన పవార్ రామారావుపటేల్‌కు 23వేలకుపైగా మెజార్టీ కట్టబెట్టి జనం గెలిపించారు.

పోటీ చేసిన నేతలు వీరే..

ముధోల్ నియోజకవర్గంలో 1983లో మొదటిసారి రాజేంద్రరావు బరిలో నిలిచారు. 1994లో సుభాష్ ధరక్ పోటీ చేయగా, అప్పట్లో పార్టీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ భైంసాలో నిర్వహించిన బహిరంగసభకు హాజరయ్యారు. 2004లో జగదీశ్ మాశెట్టివార్ పోటీ చేసి ఏకంగా 36,599 ఓట్లు సాధించి రెండోస్థానంలో నిలిచారు. 2009లో సతీశ్వర్‌రావు పోటీ చేసి నాలుగోస్థానంలో నిలువగా, 2014, 2108లో డాక్టర్ పీ రమాదేవి పోటీచేసి రెండోస్థానంలో నిలిచారు. ఎట్టకేలకు 2023లో పోటీ చేసిన పవార్ రామారావుపటేల్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

ముధోల్‌లో బీజేపీ ఓటు శాతం పెరిగిందిలా..

సంవత్సరం	వచ్చిన ఓట్లు	ఓటు శాతం
1983	716	1.03
1994	9,246	8.50
2004	36,599	28.43
2009	9,669	7.03
2014	48,485	29.77
2018	40,339	22.00
2023	97,501	48.97

బాసరలో రామారావుపటేల్ పూజలు

భైంసా: బాసర సరస్వతీ అమ్మవారిని బుధవారం ముధోల్ నూతన ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు చేశారు. ఆలయ పండితులు రామారావుపటేల్‌ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి బాసరకు వచ్చిన రామారావుపటేల్‌ను గ్రామస్తులు, యువకులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు ఆలయ పరిస్థితిని పటేల్‌కు వివరించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆలయ ఈవో విజయరామారావు పటేల్‌ను కలిసి ఆలయ అభివృద్ధి గురించి వివరించారు. టీటీడీ 100 గదుల సత్రం అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు.



ఆలయంలో పూజలు చేస్తున్న రామారావుపటేల్

కూలీలందరికీ పని కల్పించాలి

సోన్: జాబ్‌కార్డు కలిగిన ఉపాధి కూలీలందరికీ పని కల్పించాలని జెడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ సూచించారు. సోన్ గ్రామపంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీవో మోహన్‌రెడ్డితో కలిసి ఐకేపీ, వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్ తదితర శాఖలకు చెందిన మండలాధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రతీ నర్సరీలో బ్లాక్‌కవర్లలో మట్టి నింపి విత్తనాలు నాటేందుకు సిద్ధంగా ఉంచుకోవాలని ఐకేపీ సిబ్బందికి సూచించారు. తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంపీవో మంజులారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేయాలని సూచించారు. నర్సరీల్లో ఎక్కువశాతం పండ్లు, పూలు, మునగ మొక్కలు పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ కోసం త్వరగా డిమాండ్ రిజిష్టర్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్లు వెంకటేశ్వర్లు, సమత మాట్లాడుతూ.. డ్రై డే, ఎన్‌సీడీ ప్రోగ్రాంను ప్రతీ గ్రామంలో వారంలో రెండుసార్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. 30 ఏళ్లు పైబడిన వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాతావరణంలో మార్పుల కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంపీవో కలీల్ హైమద్, ఐకేపీ ఏపీఎం గంగామణి, ఏవో వినోద్, ఏఈవో అంబాజీ, ఏఈ శ్రీధర్, సబ్ ఇంజినీర్ విష్ణు, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఐకేపీ టీఏ, ఎఫ్ఏ, సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌కుమార్

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

నిర్మల్‌చైన్‌గేట్: నల్గొండలో ఈ నెల 5, 6 తేదీల్లో 67వ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్‌లో పాల్గొన్న నిర్మల్ సెయింట్ థామస్ పాఠశాలకు చెందిన అమ్ముల నరసింహ అండర్–14 25 కేజీల విభాగంలో రెండోస్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్రహం, జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్ సింగ్ భాటియా అభినందించారు.



నరసింహను అభినందిస్తున్న అబ్రహం, భాటియా

‘మిచాంగ్’ పరేషాన్



జిల్లా కేంద్రాన్ని కమ్మేసిన మబ్బులు

- ఒక్కసారిగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఇబ్బందుల్లో వృద్ధులు, చిన్నారులు
- వైద్యుల సూచనలు పాటిస్తే మేలు

నిర్మల్‌చైన్‌గేట్: మిచాంగ్ తుపాన్ జిల్లాను పరేషాన్ చేస్తోంది. సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా వాతావారణం చల్లబడి మంగళవారం తెల్లవారుజాము నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతున్నాయి. దీంతో జిల్లాలోని పత్తి, వరి, మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధులు, చిన్నారులు చలితో వణికిపోతున్నారు.

పడిపోతున్న ఉష్ణోగ్రతలు

మిచాంగ్ తుపాన్ ప్రభావంతో జిల్లాలో మూడ్రోజుల వ్యవధిలోనే ఉష్ణోగ్రతలు అమాంతంగా పడిపోయాయి. చలితీవ్రత అధికమైంది. ఉదయం వివిధ పనులకు వెళ్లేవారు బయటకు రాలేకపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన రహదారుల వెంటే చలిమంటలు వేసుకుంటున్నారు. చీకటి పడగానే భారీగా మంచు కురుస్తోంది.

ఉన్ని వస్త్రాలకు డిమాండ్

రెండు నెలలుగా కొనుగోళ్లు లేక వెలవెలబోయిన ఉన్ని వస్త్రాల దుకాణాలు ప్రస్తుతం కిటకిటలాడుతున్నాయి. చలి ప్రభావంతో వస్త్రాలకు డిమాండ్ పెరిగింది. టిబెట్ వ్యాపారులు జిల్లా కేంద్రంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి స్వెట్టర్లు, మఫ్లర్లు, మాస్కులు, మంకీ క్యాప్‌లు విక్రయిస్తున్నారు. రగ్గుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

ఇవీ.. పాటించాల్సిన జాగ్రత్తలు

- రాత్రి వేళ చలి తీవ్రత పెరుగుతుండడంతో వృద్ధులు, చిన్నారులకు ముఖ్యంగా చెవులు, ముక్కు, గొంతు, కాళ్లకు చల్ల గాలి తగలకుండా శరీరమంతా ఉన్ని దుస్తులతో కప్పి ఉంచాలి.
- వృద్ధులు రాత్రిపూట, ఉదయం లేచిన తర్వాత గోరువెచ్చని నీటిని తాగితే జీర్ణ క్రియ సక్రమంగా పనిచేస్తుంది.
- శరీరంలో వేడిని పెంచేలా అల్లం, తులసి, మిరియాలు వంటి వాటితో టీ లేదా సూప్ తీసుకోవడం ద్వారా దగ్గు, జలుబు నుంచి దూరంగా ఉండవచ్చు.
- జలుబుతో బాధపడేవారు రాత్రిపూట పాలల్లో చిటికెడు పసుపు వేసుకుని తాగడం మంచిది.
- చర్మం పొడి బారిపోయేవారు స్నానానికి ముందు ఆలివ్ ఆయిల్ లేదా నువ్వుల నూనెతో మర్దన చేసుకోవాలి. అలాగే మాయిశ్చరైజింగ్ క్రీములు, నూనెలు వాడుకోవాలి.

జాగ్రత్తలు పాటించాలి



తుపాన్ కారణంగా జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. ఏడాదిలోపు పిల్లలకు చలి తగలకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. ప్రస్తుతం చిన్న పిల్లలకు మామ్స్ (చెంపలు) వస్తున్నాయి. ఇవి ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తున్నాయి. పిల్లలకు మామ్స్ సోకితే స్కూల్‌కు పంపకుండా ఒకగదిలో ఐసోలేషన్‌లో ఉంచాలి. చలి ప్రభావంతో పిల్లలకు నిమోనియా, ఆస్తమా వచ్చే అవకాశాలున్నాయి.

– స్వప్న, చిన్నపిల్లల డాక్టర్

ఉన్ని దుస్తులు ధరించాలి



గుండె జబ్బులు, ఆస్తమా, అలర్జీ ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి. చలిలో వాకింగ్‌కు వెళ్లకూడదు. చిన్నారులు, వృద్ధుల్లో ఆస్తమా ఉంటే చలి మరింత ప్రమాదానికి గురి చేసే అవకాశముంది. వృద్ధులు, చిన్నారులకు చలి తీవ్రత ఎక్కువగా పెరిగితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదముంది. సాధ్యమైనంత వరకు వెచ్చటి ప్రాంతాల్లోనే ఉంచాలి. చల్లగాలి తగలకుండా ఉన్ని దుస్తులు ధరించాలి.

– రత్నాకర్, ఫిజీషియన్

చర్మం పొడిబారనివ్వొద్దు



శీతాకాలంలో పిల్లలు, వృద్ధుల్లో చర్మ సంబంధిత సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. పొలుసు వ్యాధి విజృంభించే అవకాశముంది. సాధ్యమైనంత వరకు చర్మం పొడి బారకుండా చూసుకోవాలి. పొడి బారితే దురదలు వస్తాయి. కీళ్ల సమస్యలు వచ్చే అవకాశముంది. ఇప్పటికే ఈ తరహా ఇబ్బందులతో ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. చర్మవ్యాధులున్న వారు చల్లగాలి తగలకుండా చూసుకోవాలి.

– అమరేశ్వర్, చర్మవ్యాధి నిపుణుడు

జోనల్‌స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధికారులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలోని డిగ్రీ కాలేజీ మైదానంలో బుధవారం అండర్–14 రగ్బీ జోనల్ స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించినట్లు డీవైఎస్వో నఫీఖాన్ తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు రంగారెడ్డి జిల్లాలో ఈనెల 10నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ రమణారావు, పీడీ భూమన్న, అన్నపూర్ణ, రామారావు, జమున, సంజు, వంశీ, శ్వేత, అలహాజ్, సంజీవ్, సురేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఖానాపూర్: పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు సరళాదేవి బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి దహన సంస్కారాల కోసం స్థానిక యువకుడు కృష్ణచైతన్య రూ.10వేల ఆర్థికసాయం అందించాడు. రాజ గంగన్న రూ.వెయ్యి, ఇంద్రానగర్ యాత్ రూ.1,100, శంకర్, సంతోష్, శ్యామ్, రాజేశ్వర్, ఎం.రాజేశ్వర్ రూ.500 చొప్పున అందించారు. రాజేశ్వర్, త్రివేందర్, సురేశ్ రూ.300 చొప్పున అందజేశారు.

క్లుప్తంగా

గోదావరిలో మునిగి భక్తుడి మృతి


మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న స్థానికులు

భైంసా: బాసర సరస్వతీ అమ్మ వారి దర్శనానికి వచ్చిన భక్తుడు నాగరాజు(35) గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. మేడ్చల్ జిల్లా గజ్జులతండాకు చెందిన వరుసకు బావ, బామర్దులైన శ్రీనివాస్, నాగరాజులు బుధ వారం బాసరకు చేరుకున్నారు. గోదావరి నది వద్దకు వచ్చిన నాగరాజు గుండుగీయించు కుని స్నానానికి నీటిలో దిగాడు. ప్రమాదవ శాత్తు నీటిలోనే మునిగి మృతిచెందాడు. సం ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని బయటకుతీసి పోస్టుమార్టం నిర్వ హించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేశ్ వెల్లడించారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

గుడిహత్నూర్: ఆటో బోల్తాపడిన సంఘటన లో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘ టన మండలంలోని జాతీయ రహదారి 44పై డొంగర్‌గావ్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... లక్ష్మణ్ ఆటో నడుపుకుం టూ వెళ్తుండగా వాతావరణ పరిస్థితుల కార ణంగా ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హైవే అంబులెన్సులో అతడిని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్రాన్ తెలిపారు.

నేటి నుంచి అరుణాచల టూర్‌కి బుకింగ్

ఆదిలాబాద్: తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షే త్రం అరుణాచలగిరికి ప్రత్యేక సర్వీసు ఈనెల 24వ తేదీన నడపడం జరుగుతుందని ఆదిలాబాద్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సోలోమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీ రూ. 5000వేలు ఉంటుందని పేర్కొన్నారు. ప్యాకేజీలో భాగంగా కాణి పాకం, వేలూరు, అరుణాచల గిరి పుణ్యక్షేత్రా ల్లో దర్శనం చేసుకోవచ్చన్నారు. ఈ స్పెషల్ ప్రయాణికుల టూర్ ప్యాకేజ్ ముందస్తు రిజర్వేషన్ గురువారం నుంచి ప్రారంభం అవుతుందని, ముందస్తు రిజర్వేషన్ కొరకు ఆదిలాబాద్ బస్ స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్, www.tsrtconline.inలో రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 7382840334, 7382800975 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సెమీఫైనల్‌కు ఆదిలాబాద్ జట్టు

ఆదిలాబాద్: గద్వాల్ జిల్లా కేంద్రంలో జరుగు తున్న ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–17 బాలుర క్రికెట్ పోటీల్లో ఆదిలాబాద్ (ఉమ్మడి) జిల్లా జట్టు సత్తా చాటింది. బుధ వారం నిజామాబాద్, వరంగల్, హైద రాబాద్ జట్లను ఓడించి సెమీ ఫైనల్ చేరు కుందని ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాం తారావు పేర్కొన్నారు. ఈ నెల 5న ప్రారంభ మైన పోటీలు గురువారంతో ముగియనున్నా యని తెలిపారు.

ఆర్టీసీలో అప్రెంటిషిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ ఆర్టీసీ రీజియన్ పరి ధిలో ఐటీఐ అప్రెంటిషిప్ చేయడానికి అ ర్హు లైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆ హ్వా నిస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్ ఓ ప్రక టనలో బుధవారం పేర్కొన్నారు. ఐటీఐ డీజి ల్ మెకానిక్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు అ ర్హులని తెలిపారు. ఆసక్తి టీటీటీ‌ ఇఖట్సుౌజీఛీ ౄటజిజీ ఇజీ ఏఛీజీ‌ూటజ ద్వా రా ఆన్‌లైన్‌లో ఆదిలాబాద్ లోకేషన్‌లో ఈ నె ల 15వ తేదీలోగా తమ అర్హత వివరాలతో న మోదు చేసుకోవాలని కోరారు. మెరిట్, రిజ ర్వేషన్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేసి ఉమ్మడి జిల్లాలోని 6 ఆర్టీసీ డిపోలలో అ ప్రెం టిషిప్ కోసం కేటాయించడం జరుగుతు ం దని వివరించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాట ఇచ్చారు...మరవకండి

- అధికారంలోకి వస్తే బోథ్ డివిజన్ ఏర్పాటుకు రేవంత్‌రెడ్డి హామీ
- డిసెంబర్ 31లోగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.. రేవంత్ హామీ నెరవేరేనా..?
- ఆశగా ఎదురుచూస్తున్న బోథ్ ప్రజలు


బోథ్ మండల కేంద్రం

బోథ్: 'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. అధికారలోకి వచ్చిన నెలరోజుల్లోనే అంటే డిసెం బర్ 31లోగా బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తాం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తాం. కార్యా లయాలను తిరిగి బోథ్‌లోనే ఏర్పాటు చేస్తాం' బోథ్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి అన్నమాటలివి.

బోథ్‌లో ఎన్నికల ప్రచారం బోథ్ డివిజన్ ఏర్పాటు హామీలపైనే జరిగింది. ప్రముఖ పార్టీలైన బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తాము అధికారం లోకి వస్తే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చాయి. ప్రతి గ్రామంలో నాయకులు తిరుగుతూ ప్రచారంలో భాగంగా తా ము అధికారంలోకి వస్తే బోథ్‌ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని పార్టీలు రెవెన్యూ డివిజన్ హామీ ఇవ్వడంతో రాష్ట్రం లో ఏ ప్రభుత్వం ఏర్పడినా బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ పైనే భారం..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సీఎం కాబోతుండటంతో బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేస్తారని ఇక్కడి ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. అధికారంలోకి వస్తే డిసెంబర్ 31లోగా బోథ్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డిపై బోథ్‌ను డివిజన్ చేయాల్సిన బాధ్యత ఉంది. ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. బోథ్‌ను డిసెంబర్ 31లోగా డివిజన్‌గా చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. బోథ్‌కు చెందిన కాం గ్రెస్ నాయకులు డివిజన్ ఏర్పాటుపై చొరవ చూపా లని కోరుతున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బోథ్‌లో బీఆర్ఎస్..

తాము అధికారంలోకి వస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ అధినేతలు రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు బోథ్‌ను డివిజన్ చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది. కాగా బోథ్‌లో మాత్రం బీఆర్ఎస్ నుంచి అనిల్ జాదవ్ గెలుపొందారు. అయితే ఇరు పార్టీలు డివిజన్ చేస్తామని ప్రకటించాయని, కాబట్టి ఇరు పార్టీలు బోథ్‌ను డివిజన్ చేయడానికి చొరవ చూపాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ డివిజన్ హామీ ఇచ్చారు...

పీసీసీ అధ్యక్షుడిగా చెప్తున్నా గెలిచిన వెంటనే డిసెంబర్ 31లోగా రెవెన్యూ డివిజన్ చేస్తామని రేవంత్‌రెడ్డి బోథ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సభలో పేర్కొన్నారు. మరుసటి రోజునే ఇచ్చోడ మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేసీఆర్ మాట్లా డుతూ.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. ఇరు పార్టీలు రెవెన్యూ డివిజన్‌పై హామీ ఇవ్వడం, బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావ్ సైతం తాను గెలిస్తే బోథ్ రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రధాన పార్టీలు డివిజన్‌పై హామీ ఇవ్వ డంతో ఇప్పుటు డివిజన్ ఏర్పాటు చేయడం అనివార్యంగా మారింది.

మాట ఇచ్చారు.. నెరవేర్చండి



తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బోథ్‌ను డివిజన్ చేస్తామని హామీ ఇచ్చాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం డిసెంబర్ 31లోగా బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి. డివిజన్ ఏర్పాటుకు నాయకులు చొరవ చూపాలి.

– అల్లం సాయికృష్ణ

డివిజన్ చేయాల్సిందే



బోథ్ అన్ని రంగాల్లో నిరాదారణకు గురైంది. బోథ్‌ను డివిజన్‌గా చేస్తే అభివృద్ధి చెందే ఆస్కారం ఉంటుంది. బోథ్ డివిజన్ కావడానికి అన్ని అర్హత లున్నాయి. అన్ని పార్టీలు డివిజన్ చేస్తామని హామీలు ఇచ్చాయి. ఇచ్చిన హామీల ప్రకారం .. బోథ్‌ను డివిజన్ చేసి అభివృద్ధి చేయాలి. ఇందుకు నాయకులు చొరవ చూపాలి.

– గట్ల బలరామకృష్ణ, బోథ్

నా కొడుకుని కాపాడండి..


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగచైతన్య

- విద్యుత్ షాక్‌కు గురై ఆస్పత్రిలో బాలుడు..
- కోతులను తరిమే క్రమంలో ప్రమాదం..
- తండ్రి ఆటో డ్రైవర్, తల్లి బీడీ కార్మికురాలు...
- ఇప్పటికే రూ.5లక్షల ఖర్చు
- మరో రూ.10లక్షలు అవుతాయంటున్న వైద్యులు
- దాతలు ఆదుకోవాలని కుటుంబీకుల వేడుకోలు


నాగచైతన్య

దస్తురాబాద్: విద్యుత్ షాక్‌కు గురైన బాలుడిని ఆస్పత్రిలో చేర్పించగా వైద్యానికి డబ్బులు లేక నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఎలాగైన కొడుకును కాపాడు కోవాలని పడరానిపాట్లు పడుతున్నారు. దస్తు రాబాద్ మండల కేంద్రానికి చెందిన సిదం మొగిలి, సునీత దంపతులకు కూతురు, కుమా రుడు నాగచైతన్య (14) ఉన్నారు. నాగచైతన్య ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుండగా తల్లి బీడీలు చుడుతూ కుటుం బానికి ఆసరాగా నిలుస్తుంది. అయితే తండ్రి మొగిలి మండల కేం ద్రంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, కోతులను గ్రామం నుంచి తరలించాలనే ఉద్దేశంతో నిర్మల్ మండలం నర్సాపూర్ గ్రామం నుంచి కోతుల పట్టే బోనును అద్దెకు తీసుకొచ్చాడు. బోనును కోతులు బాగా సంచరించే ప్రాంతంలో పెట్టాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆటో నడిపేందుకు వెళ్లాడు. ఇం తలో నాగచైతన్య కోతులను ఎలాగైనా బోను లోకి వెళ్లేలా చేయాలని ఉద్దేశంతో ఇంటి పక్కన ఉన్న భవనంపైకి వెళ్లి కోతులను తరిమే క్రమం లో ఇంటిపై గల 11కేవీ విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబీకులు వెంటనే ఖనాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. ఒక రోజులోనే రూ.5 లక్షల వరకు ఖర్చు అయ్యాయి. వైద్యానికి మరో రూ.10లక్షల వరకు ఖర్చు అవుతాయని వైద్యు లు చెప్పడంతో చేసేది లేక తల్లిదండ్రులు అల్లా డుతున్నారు. దాతలు తమ కుమారుడిని కాపా డండి అని వేడుకుంటున్నారు.

సాయమందించే దాతలు..

– రమేశ్, గూగుల్, ఫోన్ పే నం.88974 15572

'మిషన్ లక్ష్యం' పకడ్బందీగా అమలు చేయాలి

- ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి


మాట్లాడుతున్న పీవో చాహత్ బాజ్‌పాయి

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి జిల్లా ఆశ్రమ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులను 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ¸మిషన లక్ష్యం₹₹ 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ఐటీ డీఏ పీవో చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదే శించారు. బుధవారం కేబీ ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయు లు, ఏటీడీవోలు, పీఎంఆర్సీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మిషన్ లక్ష్యం ప్రాధా న్యత, రోజు వారి ప్రణాళికలకు సంబంధించిన కార్యాచరణను వివరించారు. ప్రతీ రోజు ప్రత్యేక తరగతులు, ప్రతీ రోజు ఉదయం స్లిప్ టెస్టులను నిర్వహించాలన్నారు. సీ, డీ కేటగిరి విద్యార్థులకు ప్రత్యేక కార్యచరణ ద్వారా బోధన చేయాలన్నారు. ప్రతీ ఉపాధ్యాయునికి విద్యార్థులను దత్తత ఇవ్వాల న్నారు. 10వ తరగతి విద్యార్థులు 100 శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. 10వ తరగతి విద్యా ర్థులకు ప్రత్యేక మెను అమలు చేయాలన్నారు. 100 రోజుల ప్రత్యేక ప్రణాళికలో ప్రతి మూడు వారాలకు స్లిప్ టెస్టుల తరువాత గ్రాండ్ టెస్టులను నిర్వహించాలని ఆదేశించారు. వంద శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించేలా పూర్తి స్థాయిలో విద్యార్థు లపై దృష్టి సారించి బోధించాలన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలో ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీ దిలీప్‌కుమార్, ఏసీఎంఓలు, ఏటీడీఓలు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఇంటర్ సొసైటీ లీగ్ పోటీలకు ఏర్పాట్లు చేయాలి

- ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి


మాట్లాడుతున్న పీవో చాహత్ బాజ్‌పాయి

ఉట్నూర్‌రూరల్: తొలిసారిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్‌లో నిర్వహించే ఇంటర్ సొసైటీ లీగ్ పోటీలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి సూచించారు. బుధవారం ఉట్నూర్ పీఎంఆర్సీ సమావేశ మం దిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పీవో మాట్లాడారు. జనవరి 18 నుంచి 21 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తారని, రాష్ట్రంలో ఏడు సొసైటీ లకు చెందిన రాష్ట్ర జట్లు పాల్గొంటాయని వివరిం చారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, హాకీ, ఫుట్‌బాల్, రెజ్లింగ్, బాక్సింగ్, హ్యాండ్‌బాల్, బ్యాట్మింటన్, టెన్నీకాయిట్, తైక్వాండో క్రీడాంశా ల్లో పోటీలు జరుగుతాయన్నారు. దాదాపు 4500 నుంచి 5వేల మంది క్రీడాకారులు, అధికారులు, కోచ్‌లు, మేనేజర్లు హాజరవుతారన్నారు. వీరికి ఎటు వంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పిం చాలని సూచించారు. మైదానాల సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయా లని, క్రీడల నిర్వాహణను తటస్థ వ్యక్తుల ద్వారా నిర్వహించాలని, అందుకు రాష్ట్ర క్రీడా సంఘాల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశం లో డీడీలు దిలీప్‌కుమార్, రమాదేవి, డీటీడీఓలు గంగారాం, అంబాజీ, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థ సారథి, ఏసీఎంఓలు జగన్, శివాజీ, ఏటీడీ ఓలు క్రాంతి పాల్గొన్నారు.

హెచ్‌ఎంవీ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్ ట్రైనింగ్ నూతన బ్యాచ్ జనవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభించినట్లు డిపో మేనేజర్ కల్పన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రూ. 15,600 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, శిక్షణ కార్య క్రమం 30రోజుల పాటు ఉంటుందని తెలిపారు. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు అర్హులని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఆదిలాబాద్ డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్కే. యూసుఫ్ సెల్: 7382840349 నెంబర్‌లో సంప్ర దించాలని కోరారు.

ఆస్పత్రిలో యువతి మృతి

మంచిర్యాలక్రైం: ఆపరేషన్ వికటించి ఓ యువతి మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మంగళవారం చోటు చేసుకుం ది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం హాజీపూర్ మండలం టికాణపల్లెకు చెందిన మేడం శంకరయ్య–శంకరమ్మ దంపతుల కుమార్తె రమాదేవి (23) అనారోగ్యానికి గురికావ డంతో ఈ నెల 3న పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్ప త్రికి వెళ్లింది. పరీక్షించిన వైద్యులు గర్భసంచికి గడ్డ లు ఉన్నాయని, ఆపరేషన్ లేకుండా మిషన్ ద్వారా గడ్డలు తీసే ప్రయత్నం చేస్తామని వైద్యులు చెప్ప డంతో కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు. సోమ వారం రాత్రి 9 గంటలకు ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లిన వైద్యులు ఒంటిగంటకు మిషన్ ద్వారానే గడ్డలు తొలగించామని చెప్పి ఐసీయూలోనే ఉం చారు. మంగళవారం పేషెంట్ కండీషన్ సీరియస్ కావడంతో మళ్లీ ఆపరేషన్ చేసే క్రమంలో రమాదేవి మృతి చెందిందని వైద్యులు తెలిపారు. పోలీసులను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదన్నారు.

నాగోబాను దర్శించుకున్న ఎమ్మెల్యే తల్లిదండ్రులు


ఎమ్మెల్యే బొజ్జు తల్లిదండ్రులను సన్మానిస్తున్న మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి: ఆదివాసీల ఆరాధ్యదైవం మండలం లోని కేస్లాపూర్ నాగోబా ఆలయంలో బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ తల్లిదండ్రులు భీంరావ్, గిరిజబాయిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మెస్రం వంశీయులు శాలువలతో సన్మానించి నూతన వస్త్రాలను బహూకరించారు. నాగోబా ఆశీస్సులతో తమ కొడుకు ఎమ్మెల్యేగా విజయం సాధించారని తెలిపారు. కార్యక్రమంలో నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్, సర్పంచ్ మెస్రం రేణుకనాగ్‌నాథ్, మెస్రం వంశం పెద్దలు మెస్రం బాటిరావ్, మెస్రం శేఖ్‌నాథ్, మెస్రం లింబారావ్, గ్రామస్తులు ఆత్రం అశోక్, తోడసం సాగర్, కోవ భీంరావ్ ఉన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన పాయల్ శంకర్ బుధవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటుగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వారి ఇరువు రిని అభినందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై వారితో సుదీర్ఘంగా చర్చించారు.

పట్టపగలే చలిమంటలు..


నేరడికొండ: మంట కాగుతున్న గ్రామస్తులు


ఉట్నూర్‌రూరల్: నేలకొరిగిన వరి

- నిలిచిన వరి కొనుగోళ్లు..


ఉట్నూర్‌రూరల్: ధాన్యం తడవకుండా కప్పిన కవర్లు

ఉట్నూర్‌రూరల్: తుపాన్ ప్రభావంతో వాతావ రణం చల్లబడడంతో ప్రజలు చలికి వణికిపోతు న్నారు. ఉదయం నుంచి చలిగాలులు వీయడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో మధ్యాహ్న సమయంలో సైతం చలిమంటలు పెట్టు కుని ఉపసమనం పొందుతున్నారు. మరో వైపు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేలికపాటి వర్షం కురుస్తుండడంతో రైతులు కేంద్రాల వద్ద వరి ధాన్యాలు వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పారు. అలాగే పలుచోట్ల వరిపంట నేలకొరిగిం ది. తుపాన్ ప్రభావంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేరడిగొండ: వాతావరణంలో మార్పులతో జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. వారం రోజుల నుంచి చలి విజృంభిస్తుంది. చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటు న్నారు. గ్రామాల్లో ఉదయం ఎక్కడచూసినా ప్రజలు చలిమంటలు కాగుతూ కనిపిస్తున్నారు. చలి నుంచి ఉపశమనం పొందేందుకు రగ్గులు, జర్కిన్‌లను ఆశ్రయిస్తున్నారు. చలి తీవ్రత పెరగడం తో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు అవస్థలకు గురవుతున్నారు. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసు కోవాలని వైద్యులు సూచిస్తున్నారు.







వణికిస్తున్న మిచాంగ్

మిచాంగ్ తుఫాను ప్రభావం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలను వణికిస్తోంది. జిల్లాల్లో వాతావ రణం పూర్తిగా మారిపోవడంతో ఉదయం నుం చి సాయంత్రం వరకూ చిరు జల్లులతో కూడిన ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. దీనికితోడు చల్లని గాలులు వణికిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పనుల నేపథ్యంలో గొడుగులు, రెయిన్‌కోట్‌ల సాయంతో బయటకు వస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు చలికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. సూర్యుడు కనిపించక మధ్యాహ్నం సమయంలోనూ రాత్రిలా కనిపిస్తోంది.

– సాక్షి ఫోటోగ్రాఫర్– ఆదిలాబాద్

